04-07-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - భక్తులకు భక్తి ఫలాన్ని ఇచ్చేందుకు, వారికి ఆగమ నిగమాల భేదాన్ని తెలియజేసి ముక్తి-జీవన్ముక్తి యొక్క వారసత్వాన్ని ఇచ్చేందుకు భోళానాథుడైన బాబా వచ్చారు"

ప్రశ్న:- 21 జన్మల కొరకు రాజ్య పదవి యొక్క ప్రాప్తి ఏ పిల్లలకు కలుగుతుంది? ప్రజలలోకి ఎవరు వెళ్తారు?

జవాబు:- ఎవరైతే స్వంత పిల్లలుగా అయి తండ్రిపై పూర్తి-పూర్తిగా బలిహారమవుతారో వారికి రాజ్య పదవి ప్రాప్తిస్తుంది మరియు ఎవరైతే సవతి పిల్లలుగా ఉంటారో, బలిహారమవ్వరో వారు 21 జన్మలూ ప్రజలలోకి వెళ్ళిపోతారు. మీరు శ్రీమతంపై నడుస్తూ మీ యోగబలంతోనే రాజ్య తిలకాన్ని పొందుతారు. ఇక్కడ మారణాయుధాలు మొదలైనవాటి విషయము లేదు. మీరు బుద్ధియోగ బలంతో మాయాజీత్-జగత్ జీతులుగా అవ్వాలి.

పాట:- భోళానాథునికన్నా అతీతమైనవారు... (భోలేనాథ్ సే నిరాలా...)

ఓం శాంతి. చూడండి, ఏమంటున్నారు? భక్తులను రక్షించేవారు. అంటే భక్తులు తప్పకుండా ఏవో ఆపదలలో చిక్కుకుని ఉన్నారు. భక్తుల రక్షకుడు. రక్షణ ఎవరిది జరుగుతుంది? ఎవరైతే ఆపదలలో చిక్కుకొని ఉన్నారో వారి రక్షణ జరుగుతుంది. ఈ భక్తుల రక్షకుడు శివబాబా. భక్తులకు భక్తి ఫలం తప్పకుండా లభిస్తుంది. శ్రమనైతే చేస్తారు కదా. పురుషార్థం ద్వారా ప్రారబ్ధం లభిస్తుందని నియమం చెప్తుంది. ఇప్పుడు ఈ ప్రపంచములో పురుషార్థం చేయించేవారందరూ అసురీ సాంప్రదాయం కలవారే. నిజానికి పురుషార్థం చేయించేవారు ఎవరైనా మంచివారు కావాలి. సత్యమైన పురుషార్థం ఒక్క భోళానాథుడైన తండ్రి మాత్రమే చేయిస్తారు. దైహికమైన లౌకిక తల్లి, తండ్రి, టీచర్ మొదలైనవారందరూ హద్దు యొక్క పురుషార్థం చేయిస్తారు. అనంతమైన జ్ఞానాన్ని ఎవరూ ఇవ్వలేరు. అయితే ఎవరైనా బ్యారిస్టర్ గా-జడ్జిగా అయినా మళ్ళీ మరుసటి జన్మలో కొత్తగా పురుషార్థం చేయాల్సి ఉంటుంది. బ్యారిస్టర్ గా అయితే ఉండిపోరు. ప్రారబ్ధమైతే ఏమీ తయారవ్వలేదు. గురువులు కూడా ఎంతో కొంత నేర్పిస్తారు, శాస్త్రాలను వినిపిస్తారు కానీ అది కూడా అల్పకాలిక సుఖం లభించినట్లే. ప్రారబ్ధమైతే ఏమీ తయారవ్వలేదు. మళ్ళీ మరుసటి జన్మలో గురువులను ఆశ్రయించాల్సి ఉంటుంది. ఈ భోళానాథుడు సద్గురువు. సద్గురువు ఎల్లప్పుడూ సత్యమే వినిపిస్తారు. వారే వచ్చి సత్యమైన కథను వినిపిస్తారు. ఇది సద్గురువు యొక్క మతము, దీని ద్వారా ముక్తి-జీవన్ముక్తులు లభిస్తాయి. ఇది నరుడిని నారాయణుడిగా తయారుచేసే మతము. భోళానాథుడు ఆగమ నిగమాల, ఆదిమధ్యాంతాల రహస్యాన్ని కూర్చొని తెలియజేస్తారు. ఇంకెవరికీ ముక్తిధామము, జీవన్ముక్తిధామము (స్వర్గము) ను గురించి తెలియనే తెలియదు. ముక్తిధామానికి యజమాని పరమపిత పరమాత్మ, వారు పరంధామంలో నివసించేవారు. ఇప్పుడు పిల్లలకు మతం లభిస్తుంది. బాబా పదే-పదే అర్థం చేయించారు - వీరు తండ్రి-టీచర్-గురువు. శ్రీ కృష్ణుడిని తండ్రి-టీచర్-సద్గురువు అని ఎవరూ అనరు. మరి ఇప్పుడు బాబా సత్యమైన మార్గాన్ని తెలియజేస్తున్నారు కావున అసత్యమైనదానిని వదిలివేయాలి. గురువులు ద్వాపరం నుండి ప్రారంభమయ్యారు. సత్య-త్రేతాయుగాలలో గురువులు ఉండరు. మాతా గురువు జ్ఞానామృతాన్ని త్రాగించి స్వర్గాన్ని తయారుచేసారు మళ్ళీ అక్కడ గురువు యొక్క అవసరం లేదు. ఇప్పుడు చూడండి - పిల్లలైన మీకు ఎంత మంచి మతాన్ని ఇస్తాను. 5 వికారాలపై విజయాన్ని పొందండి మరియు మళ్ళీ ఈ విధంగా శ్రీకృష్ణుని సమానంగా దేవతలుగా అవ్వండి అని అందరినీ యుద్ధ మైదానంలో బాబా నిలబెట్టారు. ఈ శ్రీకృష్ణుడు మాయాజీత్ గా అయి జగత్ జీత్ గా అనగా జగత్తుకు యువరాజుగా అయ్యాడని మనకు తెలుసు. (శ్రీకృష్ణుని చిత్రాన్ని చేతిలోకి తీసుకొని అర్థం చేయించాలి) మనం యుద్ధ మైదానములో ఉన్నామని కుమార్తెలైన మీకు తెలుసు. మాయాజీతులుగా-జగత్ జీతులుగా అవ్వాలి. ఏ విధంగానైతే శ్రీకృష్ణుడు, ఎవరైతే తర్వాత నారాయణుడిగా అయ్యారో, వారితో పాటు మిగిలిన రాజధాని అంతా ఉండేదో, వారందరూ తప్పకుండా యుద్ధ మైదానంలో ఉండి ఉంటారు, వారు మాయపై విజయాన్ని పొందుతూ ఉండవచ్చు. 5 వేల సంవత్సరాల క్రితం ఈ శ్రీకృష్ణుడు కూడా తమ అంతిమ జన్మలో యుద్ధ మైదానంలో ఉన్నారు. అలాగే ఇప్పుడు వీరు కూడా యుద్ధ మైదానంలో ఉన్నారు. మీరు కూడా యుద్ధ మైదానంలో ఉన్నారు. 5 వికారాలపై విజయాన్ని పొంది మీరు ఈ విధంగా తయారవ్వాలి. దీనిని నారాయణీ నషా అని అంటారు. మాయాజీతులుగా-జగత్ జీతులుగా అవ్వాలి. ఇది ఎంత సహజమైన విషయము! కేవలం ఒక్క ద్రౌపది మాత్రమే ఉండేవారు కాదు. మాతలు అందరూ ద్రౌపదులే. అందరినీ సత్యయుగంలో వివస్త్రగా అవ్వడం నుండి రక్షిస్తారు. అక్కడ ఎవరూ వికారాలలోకి వెళ్ళరు. అయితే - మరి

అప్పుడు పిల్లలు ఎలా జన్మిస్తారు? అని అంటారు. అరే, అదైతే పవిత్ర ప్రపంచము. సన్యాసులైన మీరు ఇళ్ళు-వాకిళ్ళను విడిచిపెడితే అప్పుడు ప్రపంచం ఏమైనా సమాప్తమైపోతుందా? ప్రపంచమైతే పెరుగుతూ ఉంటుంది. పవిత్రత మంచిది అని సన్యాసులకు తెలుసు. వికారాల సన్యాసమైతే మంచిది. సన్యాసము చేసేవారికి సన్యాసం చేయనివారు తల వంచి నమస్కరించి గురువుగా చేసుకుంటారు. ఆ సత్యమైన సద్గురువు ద్వారా ఈ మాతలు గురువులుగా అవుతారు, వీరి యొక్క విజయ మాలే తయారుచేయబడి ఉంది. బాబా అంటారు - పిల్లలూ! మీరు చదువుకొని పదవిని పొందండి. ఇప్పుడు శ్రీకృష్ణుని వలె తయారుచేయడానికి తండ్రి యుద్ధ మైదానంలో నిలబెట్టారు. వారి రాజధాని అంతా ఉంది. రాకుమారులు-రాకుమారీలు అయితే ఉంటారు కదా. ఇప్పుడైతే రాజు అని కానీ, మహారాజు అని కానీ, రాకుమారులు-రాకుమారీలు అని కానీ పిలవబడలేరు. ఇప్పుడు మీకు తండ్రి యొక్క దైవీ మతము లభిస్తుంది. ఇప్పుడు మాతలకు జ్ఞాన కలశం లభించింది. ఈ కుమార్తెలు అమృతాన్ని త్రాగించి అసురులను దేవతలుగా తయారుచేస్తారు. దేవతలు పాత ప్రపంచంపై ఏమైనా రాజ్యం చేస్తారా. కొత్త ప్రపంచం కూడా తయారవుతుంది. కావున పిల్లలూ, ఇప్పుడు త్వరత్వరగా చేయండి. ఒకటేమో వికారాల బంధనము, ఇంకొకటేమో కర్మబంధనము. వీటి నుండి విముక్తులుగా అయ్యేందుకు శ్రీమతంపై నడవాల్సి ఉంటుంది. బాబా అంటారు - నన్ను స్మృతి చేస్తూ అశరీరులుగా అవ్వండి. అలాగని ఆత్మ పరమాత్మతో కలిసి ఒకటిగా అవ్వదు. అలాగని జ్యోతి జ్యోతిలో లీనమవ్వలేదు, లీనమవ్వదు కూడా. ఆత్మ లీనమైనట్లయితే అది జడమైపోతుంది. ఆత్మ అయితే అవినాశీ. శరీరాన్ని వినాశీ అని అంటారు. ఆత్మ నాతో యోగం జోడించి పవిత్రంగా అవుతుంది. ఆ తర్వాత శరీరం కూడా పవిత్రమైనది లభిస్తుంది. ఆత్మ పవిత్రంగా అయితే అప్పుడు ఈ శరీరం సమాప్తమైపోతుంది. మళ్ళీ పవిత్రమైన తత్వాలతో పవిత్రమైన శరీరం తయారవుతుంది. ఈ శరీరాలు పూజకు యోగ్యంగా అవ్వవు. పూజ్యులుగా కేవలం దేవతలే ఉంటారు. వారికి పుష్పాలు అర్పించవచ్చు. వారిని శ్రీ శ్రీ అనగా శ్రేష్ఠాతి శ్రేష్ఠమైనవారు అని అంటారు. శ్రీ శ్రీ అని రెండు సార్లు ఎందుకు అంటారు? ఎందుకంటే సూర్యవంశీ లక్ష్మీ-నారాయణులు ఉన్నతోన్నతమైనవారు, వారి ఆత్మ మరియు శరీరం రెండూ పవిత్రంగా ఉంటాయి. వారిని 16 కళల సంపూర్ణులు అని అంటారు. చంద్రవంశీయులు 14 కళల వారు, కావున చంద్రవంశీయులను కేవలం శ్రీ అని అంటారు. లక్ష్మీ-నారాయణులకు - శ్రీ శ్రీ లక్ష్మి, శ్రీ శ్రీ నారాయణుడు అని ఉన్నతమైన టైటిల్ లభిస్తుంది. వారు మహారాజా-మహారాణి మరియు రాముడు-సీత రాజు-రాణి. నంబరువారుగా ఎవరు ఎలా తయారైతే వారికి అటువంటి టైటిల్ లభిస్తుంది. ఇక్కడ కూడా మహారాజులు మరియు రాజులు ఉన్నారు. పెద్దవారిని మహారాజు అని అంటారు. రాజులు మహారాజుల ఎదురుగా తల వంచుతారు. మహారాజులు మొదట ఉంటారు. రాజులు తర్వాత ఉంటారు. కావున ఇప్పుడు శ్రీమతంపై నడవాలి. శ్రీ శ్రీ జగద్గురువు. రుద్రమాల ఉంది కదా. జగత్తుకు యజమాని కూడా వారే. టీచర్ కూడా వారే మరియు గురువు కూడా వారే. ఇటువంటి బాబాను స్మృతి చేయాల్సి ఉంటుంది. బంధనం ఉంది, ఎవరైనా విడిపించండి అని అంటారు. (చిలుక ఉదాహరణ) అరే, భగవంతుడు అంటారు - ఇప్పుడు నేను మిమ్మల్ని తీసుకువెళ్ళడానికి వచ్చాను, మీరు కేవలం వేలును పట్టుకోండి. వారేమి చెప్తే అది చేయండి, పవిత్రంగా అయితే తప్పకుండా అవ్వాల్సి ఉంటుంది. ఈ స్మశానవాటికను ఏమి గుర్తు చేస్తారు. ఉండడము ఇక్కడే ఉండాలి కానీ కేవలం బుద్ధియోగాన్ని అక్కడ జోడించాలి. దీనిని శాంతిధామాన్ని, సుఖధామాన్ని స్మృతి చేయడము అని అంటారు. నష్టోమోహులుగా కూడా అవ్వాలి. వారు పతులకే పతి, తండ్రులకే తండ్రి, గురువులకే గురువు. కావున ఈ విధంగా (శ్రీకృష్ణుని వలె) అయ్యేందుకు శ్రమ చేయాల్సి ఉంటుంది. కల్పక్రితం కూడా పురుషార్థం చేసారు మరియు సత్యయుగ రాజధాని స్థాపన జరిగింది. అది మళ్ళీ జరుగుతుంది. దీని కోసం పవిత్రంగా ఉండాలి. పతి ఏ సేవ చెప్తే అది మీరు చేయండి కానీ కేవలం పవిత్రంగా ఉండండి. పవిత్రంగా అవ్వకపోతే వైకుంఠానికి యజమానులుగా అవ్వరు. ఇప్పుడు తండ్రి వచ్చి పిల్లలైన మిమ్మల్ని స్వర్గవాసులుగా తయారుచేస్తారు. పతితులను పావనంగా చేసేవారు కూడా వారే. జగత్తుకు యజమాని కూడా వారే.

ఇప్పుడు కుమార్తెలైన మీరు జ్ఞాన ధనము ద్వారా మనుష్యులను దేవతలుగా చేయండి. ఇది అయితే జ్ఞానము. బుద్ధిలోకి ఎంతటి ప్రకాశం వచ్చేసింది. ఇంకెవరికీ ఈ జ్ఞానం లేదు. అందరూ ప్రతి ముంగిట ఎదురుదెబ్బలు తింటూ ఉంటారు. ఇక్కడ బాబా మనల్ని ఎంత సైలెన్స్ లో కూర్చోబెట్టారు. బాబా అంటారు - మరణించే స్థితిలో ఉన్నా కానీ కూర్చొని వినండి. జ్ఞానామృతం నోట్లో ఉండాలి, శివబాబా స్మృతి ఉండాలి అప్పుడు తనువు నుండి ప్రాణాలు పోవాలి. అప్పుడు అంతిమ మతిని బట్టి గతి ఏర్పడుతుంది. లేకపోతే వికర్మలు వినాశనమవ్వవు, అలాగే మోహాజీతులుగా కూడా అవ్వరు. వ్యర్థంగా భక్తి ఫలాన్ని పోగొట్టుకుంటారు. అందరూ భక్తులు కదా, మాయా బంధనాలలో చిక్కుకొని ఉన్నారు. రక్షించేవారు భోళానాథుడైన శివుడు. వారు రక్షించేందుకు వచ్చారు కావున వారి సలహాపై నడుచుకోవాలి. శ్రీకృష్ణుని కులంలోకి వెళ్ళాలి. శ్రీకృష్ణుడు ఫుల్ పాస్, సంపూర్ణ చంద్రుడు వంటివారు. ఎప్పుడైతే చంద్రవంశీయుల

సమయం వస్తుందో, అప్పుడు వారు రాజ్యాన్ని తీసుకుంటారు. మరి ఫెయిల్ ఎందుకు అవ్వాలి? ఫుల్ పాస్ అవ్వాలనుకుంటే పురుషార్థం చేయండి. భయపడాల్సిన అవసరం లేదు. నిర్భయులుగా-నిర్వైరులుగా అవ్వాలి. అర్థం చేయించాల్సి ఉంటుంది కదా. ఎవరైతే భగవంతుడు సర్వవ్యాపి అని అంటారో వారే భారత్ ను ఇటువంటి దుర్దశలోకి తీసుకొచ్చారు. భగవంతుడు అయితే ఒక్క భోళానాథుడే, వారు భక్తులందరి రక్షకుడు. శ్రీకృష్ణుని ఆత్మ ఇప్పుడు ఇక్కడ ఉంది. ఇప్పుడు కొంచెం అర్థం చేసుకోండి, ఇది చాలా పెద్ద లాటరీ. ఇది గుర్రపు పరుగు. మనం బుద్ధియోగంతో పరుగు తీయాలి. ఎంతగా మనం పరుగు తీస్తామో అంత త్వరగా బాబా వద్దకు చేరుకుంటాము. వికర్మలు వినాశనమవుతాయి. మనం యుద్ధ మైదానంలో నిలబడి ఉన్నాము అని బాబా పదే-పదే అర్థం చేయించారు. మొత్తం సృష్టి అంతటిపైనా విజయం పొందేటువంటి శస్త్రాలు మొదలైనవి ఎక్కడ ఉన్నాయి అని మనుష్యులు అంటారు. (బాబా యాక్ట్ చేసి చూపించారు) మనం బుద్ధియోగ బలంతో మాయాజీతులుగా-జగత్ జీతులుగా అవుతున్నాము. మనం నిష్ఠలో కూర్చున్నాము అనగా శివబాబా స్మృతిలో ఉన్నాము. బుద్ధి అక్కడ ప్రేలాడుతూ ఉంది. పతులకే పతి ఏమన్నారంటే - పతివ్రతలుగా అవ్వాలి, ఇంకెవరినీ స్మృతి చేయకూడదు. యోగం జోడిస్తూ-జోడిస్తూ పరిపక్వ అవస్థను పొందాలి. కన్య కూడా పతిని తలచుకుంటుంది కదా. వారైతే దేహధారి. పరమాత్మ అయితే అశరీరి, వారిని బుద్ధితోనే స్మృతి చేయగలరు. దేహాభిమానాన్ని తెంచి దేహీ-అభిమానులుగా అయిపోతారు. బుద్ధిలో చక్రమైతే తిరుగుతూ ఉంటుంది. మనం మన స్వర్గధామానికి తప్పకుండా వెళ్తాము. సూర్యవంశీ, చంద్రవంశీయులుగా ఆ తర్వాత వైశ్య, శూద్రవంశీయులుగా అవుతాము. మళ్ళీ బాబా వచ్చి శూద్రుల నుండి బ్రాహ్మణులుగా తయారుచేస్తారు. ఈ విధంగా మీతో మీరు మాట్లాడుకోవాలి. పిల్లలు తోటలలోకి వెళ్ళి చదువుకుంటారు. మీరు కూడా ఏకాంతంలో కూర్చొని శివబాబాను స్మృతి చేయండి. మన పాత లెక్కాచారాలు సమాప్తమవుతాయి, మళ్ళీ మనం రాజ్యం చేస్తాము. ఇప్పుడు మనం యుద్ధ మైదానంలో ఉన్నాము. మళ్ళీ భారత్ పై మనం స్థిరమైన-అఖండమైన సుఖ-శాంతిమయమైన రాజ్యం చేస్తాము. వి ఆర్ ఎట్ వార్... మనమంతా యుద్ధ మైదానంలో ఉన్నాము. ఇదంతా యోగబలానికి సంబంధించిన విషయము. ఇందులో కష్టమైతే ఏమీ లేదు. కేవలం బాబా శ్రీమతంపై నడవాలి. ఆ తర్వాత రాజ్య తిలకం ఆటోమేటిక్ గా లభిస్తుంది. ఆయుష్మాన్ భవ, పుత్రవాన్ భవ అన్న వరదానము లభిస్తుంది. అక్కడ ధనము మొదలైనవన్నీ అపారంగా ఉంటాయి. కొడుకు రానున్నాడని ముందు నుండే సాక్షాత్కారం జరుగుతుంది. అక్కడ పవిత్రమైన ప్రేమ ఉంటుంది. వికారాల విషయమే ఉండదు. అది నిర్వికారీ ప్రపంచము. శ్రీకృష్ణుడిని చూడండి - వారు ఎంత ఫస్ట్ క్లాస్, మధురమైనవారు! ఇప్పుడు ఆ విధంగా తయారవ్వాలి. మీరైతే పట్టపురాణులుగా అవ్వాలి, మీరా కేవలం భజనలు పాడేవారు, ఆమెకు భగవంతుడు ఏమైనా లభించారా, అది ఉన్నదే భక్తి మార్గము. మీరా కూడా ఈ సమయంలో ఎక్కడో అక్కడ ఉన్నారు. ఆమె ఒకవేళ పక్కా భక్తురాలు అయి ఉంటే, ఆమె కూడా జ్ఞానము తీసుకొని ఉంటారు. మనం కూడా ద్వాపరం నుండి భక్తి చేస్తూ వచ్చాము కదా. బుద్ధితో ఏమని అర్థం చేసుకోవాలంటే - శివబాబా నేను మీ దానిని. మీ నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకుంటాను. నేను మీపై బలిహారమవుతాను. అప్పుడు బాబా కూడా 21 సార్లు బలిహారమవుతారు. ఒకవేళ బలిహారమవ్వకపోతే, సవతి పిల్లలుగా అయినట్లయితే 21 సార్లు ప్రజలలోకి వస్తారు. బాబా అంటారు - మీరు నన్ను స్మృతి చేసినట్లయితే నేను మీకు సహాయం కూడా చేస్తాను. సహాయం తప్పకుండా పిల్లలకే చేస్తారు, వేరే వారికి ఎందుకు చేస్తారు! అచ్ఛా!

మాత-పిత బాప్ దాదాల యొక్క మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మాయపై విజయాన్ని పొంది మనం శ్రీకృష్ణుని సమానముగా జగత్ జీతులుగా అవ్వాలి. ఈ యుద్ధ మైదానములో సదా విజయులుగా అవ్వాలి, ఓడిపోకూడదు.

2. శ్రీమతము ద్వారా స్వయాన్ని వికారాల బంధనం నుండి, కర్మబంధనం నుండి విముక్తులుగా చేసుకోవాలి. అశరీరులుగా అయ్యే అభ్యాసము చేయాలి, బుద్ధియోగపు పరుగును తీయాలి.

వరదానము:- ముఖము ద్వారా సంపన్న స్థితియొక్క ప్రకాశము మరియు నషాను చూపించే సర్వ ప్రాప్తి స్వరూప భవ. సంగమయుగ బ్రాహ్మణ జీవితపు విశేషత - సదా సుఖ-శాంతుల, సంతోషాల, జ్ఞానపు, ఆనందాల ఊయలలో ఊగటము. సర్వ ప్రాప్తుల సంపన్న స్వరూపపు అవినాశీ నషాలో స్థితులై ఉండటము.

ముఖముపై ప్రాప్తియే ప్రాప్తి, ఇటువంటి సంపన్న స్థితియొక్క ప్రకాశము మరియు నషా కనిపించాలి. స్థూల ధనంతో సంపన్నంగా ఉన్న రాజుల ముఖముపై కూడా ఆ ప్రకాశము ఉంటుంది. ఇక్కడైతే ఇది అవినాశీ ప్రాప్తి, కావున ప్రాప్తుల ఆత్మిక ప్రకాశము మరియు నషా ముఖము ద్వారా కనిపించాలి.

స్లోగన్:- ఎవరైతే సదా సంతోషములో ఉంటూ సంతోషపు ఖజానాను పంచుతూ ఉంటారో వారే అదృష్టవంతులు.